10

ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ మంగళవారం | 17 ఫిబ్రవరి 2026 | ■ 11 పేజీలు



## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

# కొలువు దీరిన పాలకవర్గాలు

## పుర పీఠంపై కాంగ్రెస్ జెండా | వ్యూహప్రతివ్యూహాల మధ్య ఎన్నికల అంకం

■ ప్రభాత సమాచారం ఆదిలాబాద్ ప్రతినిధి






■ కొలువుదీరిన పాలకవర్గాలు ■ మంచిర్యాల మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం ■ తొలి మేయర్‌గా ధరణి మధుకర్ ■ జిల్లాలోని నాలుగు బల్దియాలు కాంగ్రెస్ కైవసం ■ అంతర్గత కుమ్ములాటలతో క్యాతన్‌పల్లిలో వాయిదా ■ ఆదిలాబాద్ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బండారి అనూష ■ బెల్లంపల్లిలో ఎగిరిన కాంగ్రెస్ జెండా ■ ఛైర్‌పర్సన్‌గా దావా స్వాతి ■ నిర్మల్ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గా అప్పాల కావ్య ■ భైంసా బల్దియాపై స్వతంత్ర జెండా ■ చైర్మన్‌గా తూమొల్ల దత్తాత్రి ■ ఆసిఫాబాద్ బల్దియా పీఠం బీఆర్ఎస్‌దే ■ చైర్మన్‌గా ఆకాష్ ■ కోరం లేక ఖానాపూర్, కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా ■ మునిసిపాలిటీల్లో ముగిసిన ప్రమాణ స్వీకారం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్‌ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. తొలి మేయర్‌గా ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్‌గా రమ్య ఎన్నికయ్యారు. మరోవైపు ఆదిలాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, స్వతంత్రుల మద్దతుతో ఛైర్‌పర్సన్‌గా అనూష, వైస్ చైర్మన్‌గా మహ్మద్ రోహిత్ ఎన్నికయ్యారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. చైర్మన్‌గా మెంగ్రే ఆకాశ్, వైస్ చైర్మన్ అహ్మద్ ఎన్నికయ్యారు. భైంసా మున్సిపాలిటీలో బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్, స్వతంత్రుల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థి తూమొల్ల దత్తాత్రి చైర్మన్‌గా, ఖతుజా సిద్ధికి ఇద్రిస్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. నిర్మల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. ఛైర్‌పర్సన్‌గా అప్పాల కావ్య, గణేశ్ చక్రవర్తి వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీ చైర్మన్ పదవిని కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా అంజలీ దేవి, వైస్ ఛైర్‌పర్సన్‌గా రాజేశ్వరి ఎన్నికయ్యారు. చెన్నూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశమైంది. ఛైర్‌పర్సన్‌గా పద్మ, వైస్ చైర్మన్‌గా వినయ్ ఎన్నికయ్యారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. చైర్మన్‌గా స్వాతి, వైస్ చైర్మన్‌గా సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఖానాపూర్, కాగజ్‌నగర్, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం ఒక కార్పొరేషన్, 10 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి.

11



## నువ్వు జోగురామన్న కాదు

# జోగు రఫీదుద్దీన్

■ ఎన్ని కోట్లకు బీఆర్ఎస్ కౌన్సిలర్లను అమ్ముకున్నావ్ ■ ఇక నీ పేరు మార్చుకో..

■ జోగు రామన్నపై నిప్పులు చెరిగిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



గెలిచిన ఆరుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లను ఎన్ని కోట్లకు అమ్ముకున్నావో ప్రజలకు చెప్పాలని జోగు రామన్నను ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్, ఎంఐఎంలకు అమ్ముడుపోయి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించారని ఆరోపించారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని కుమ్రంభీం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. కలెక్టరేట్ భవన సముదాయం నుంచి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు హైదరాబాద్‌లో జరుగనున్న ఆటల పోటీలకు హాజరయ్యేందుకు వెళ్లేందుకు వాహనాన్ని జెండా ఊపి సోమవారం ప్రారంభించారు.



5



## తాగునీటి కోసం రోడ్డెక్కిన విద్యార్థినులు

■ ప్రిన్సిపాల్ వేధిస్తున్నారని ఆందోళన

■ మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నమని నిరసన తెలిపిన విద్యార్థులు

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తిర్యాణి మండలంలోని గురుకుల విద్యార్థినులు రోడ్డెక్కారు. ఎవరూ పట్టించుకోవడం లేదని, ఖాళీ బకెట్లతో ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

## చట్టం అధికార పార్టీ చుట్టంలా వ్యవహరిస్తుంది

■ క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
■ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

## వలస పక్షులపై విషప్రయోగం

■ నలుగురిని పట్టుకున్న అటవీశాఖ అధికారులు
■ పెంచికల్‌పేట మండలంలో ఘటన..
■ వలస పక్షులను చంపి విక్రయిస్తున్న ముఠా





# పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు జరగనున్న పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఈసారి విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమైనప్పటికీ, 9:05 నిమిషాల వరకు విద్యార్థులను అనుమతిస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా

- పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జిల్లా వ్యాప్తంగా 31 పరీక్షా కేంద్రాల ఏర్పాటు..
- ప్రశ్నపత్రాల రవాణా విషయంలో జాగ్రత్తగా ఉండాలి
- సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు..
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. అదనంగా 9 మంది సీఎస్‌ఓలను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల రవాణా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత మధ్య రవాణా చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, డిజిటల్ గడియారాలు, మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ నిబంధనలు అధికారులు, సిబ్బందికీ వర్తిస్తాయని తెలిపారు. పరీక్షల సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స కిట్లతో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 అమలు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిఘా కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పరీక్షలు ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గణేష్ జాదవ్‌తో పాటు ఆర్టీసీ, వైద్య, విద్యుత్, పోలీస్, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణాభివృద్ధికి సమష్టిగా పనిచేద్దాం



- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్
- సీఎంను కలిసి నిధుల అడుగుతా
- నూతన కౌన్సిలర్లు ప్రజలకి జవాబుదారిగా ఉండాలి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఎంతో ఆశతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, బెల్లంపల్లి అభివృద్ధికి కోసం పనిచేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. క్యాంప్ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి, వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బెల్లంపల్లి ప్రజలు అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని పేర్కొన్నారు. 20 ఏళ్ల క్రితం తర్వాత బెల్లంపల్లికి పురపగ్గాలు చేతికొచ్చాయన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు సరిగా పని చేయకపోతే ప్రజలు ప్రశ్నించే పరిస్థితి నెలకొంటుందన్నారు. బెల్లంపల్లి ప్రజలు చైతన్యవంతమైన వారిని ప్రశ్నించే పరిస్థితి తలెత్తకుండా అభివృద్ధి కోసం పాటుపడాలని హితవుపలికారు. సీఎం రేవంత్ రెడ్డిని నూతనంగా గెలిచిన కౌన్సిలర్లతో వెళ్లి బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధి కోసం నిధులు అడుగుతామన్నారు. ఇప్పటికే రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణాభివృద్ధే లక్ష్యంగా నూతనంగా గెలిచిన కౌన్సిలర్‌లు పని చేయాలన్నారు. అన్ని విధాలుగా కౌన్సిలర్లకు అండగా ఉంటూ అభివృద్ధిలో బెల్లంపల్లిని అగ్రస్థానంలో నిలబట్టేందుకు సహకారం ఉంటుందన్నారు. పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు.

**ఈ గెలుపు ప్రజలది..**

నూతనంగా చైర్‌పర్సన్‌గా ఎన్నికైన స్వాతి మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా బెల్లంపల్లి పురపాలక సంఘం పనిచేస్తుందన్నారు. వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం కలిసికట్టుగా ఒక జట్టుగా పనిచేస్తామని అన్నారు.



## పరీక్షల పేరుతో వేధింపులు

# రోడ్డెక్కిన విద్యార్థులు

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు సోమవారం ఉదయం రోడ్డెక్కిన ఆందోళన దిగారు. పరీక్షల పేరుతో ప్రిన్సిపాల్ తమను వేధింపులకు గురి చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. పాఠశాలలో గత కొన్ని రోజులుగా తిన్న ప్లేట్ కడగాలన్న మంచినీటి లేక అవస్థలు పడుతున్నామని వాపోయారు. ప్రిన్సిపాల్ స్థానికంగా ఉందని.. రోజూ స్కూల్‌కు ఆలస్యంగా వస్తోందని.. వచ్చిన తమ సమస్యలను పట్టించుకోదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కొనసాగుతున్న జాతర

**వాంకిడి, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండల కేంద్రంలోని చిక్లీ వాగు తీరాన సోమవారం రెండవ రోజు జాతర కొనసాగుతుంది. జాతరకు వాంకిడి మండలంలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు మాత్రమే కాకుండా సమీపంలోని మహారాష్ట్ర, నుంచి జాతరకు వస్తున్నారు. వాంకిడిలో రెండవ రోజు కొనసాగుతున్న జాతర జనసంద్రమైంది. యువకులు టాటు, రంగులరాట్నం ఉయ్యాలలు ఊగారు. మహిళలు అవసరమైన గాజులు, బోళ్ల, చిన్నపిల్లలకు ఆట వస్తువులు కొనుగోలు చేయడంతో దుకాణాలు కిక్కిరిసిపోయాయి.



## అడవి పంది దాడిలో

# మహిళకు గాయాలు

**నేరడిగొండ, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**



అడవి పంది దాడిలో మహిళా గాయపడిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో పొల్కం లక్ష్మి(60) మలమూత్రాల కోసం ఊరు పక్కనే ఉన్న పొదల వైపు వెళ్తూ ఉండగా.. అడవి పందులు దాడి చేశాయి. మేకల కాపరి దగ్గరికీ వెళ్లి చూసి తన కుమారుడు పోల్కం నవీన్‌కు సమాచారం అందించాడు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి అంబులెన్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

# భైంసాలో హిందూ-ముస్లిం భాయ్.. భాయ్..!

**ముధోల్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

భైంసా చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలు స్వతంత్ర అభ్యర్థులు తూము దత్తాత్రి, బిబీ కుతిజ సిద్ధికా ఎన్నుకోబడిన అనంతరం మున్సిపల్ ప్రాంగణం బయట ఉన్నటువంటి ప్రజలు హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ ఒకటే స్లోగన్‌తో మార్మోగింది. వరుసగా ఎంఐఎం కంచుకోటగా మారినటువంటి భైంసా మున్సిపల్ పీఠం ఈసారి జనతా సర్కార్‌గా మారిందని వైస్ చైర్మన్ బీబీ కుతిజ సిద్ధిగా భర్త ఇద్రిస్ అన్నారు. ఇకపై భైంసా కమ్యూనల్ ప్రాంతం కాదని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అందరూ కలిసి ఉండాలన్నారు. మున్సిపల్‌కి ఇళ్ల పర్మిషన్ కోసం లక్షలాది రూపాయలు చెల్లించాల్సిన అవసరం లేదని మీడియా ముందు ఇద్రిస్ వాపోయారు. మరోపక్క చైర్మన్‌గా ఎన్నికైనటువంటి దత్తాత్రికార్‌పై మున్సిపల్ చైర్మన్ అంటూ నిమిషంలోనే వెలవడంపై అభిమానులంత సంబర పడిపోతున్నారు.



# కాలువలో పడి బాలుడి మృతి

**నేరడిగొండ, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని కరత్వాడ ప్రాజెక్టు వద్ద గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ సమీపంలోని కాలువలో షేక్ ఇమ్రాన్ అనే బాలుడు ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందినట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పురుషోత్తం మాట్లాడుతూ.. కరత్వాడ గ్రామానికి చెందిన షేక్ ఇమ్రాన్(12) స్నేహితులతో కలిసి ప్రాజెక్టు సమీపంలో క్రికెట్ ఆడటానికి వెళ్లి ఆడుతున్న క్రమంలో బంతి కాలువలో పడడంతో బంతిని తీసుకోవడానికి వెళ్లిన బాలుడు ప్రమాదవశాత్తు జారీ కాలువలో పడి మరణించినట్లుగా పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్సై పురుషోత్తం మాట్లాడుతూ చెరువులు కుంటలు, నీటి కాలువలకు పిల్లలు దూరంగా ఉండాలని, జాగ్రత్తలను పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తూ కనిపెట్టుకొని జాగ్రత్తలను సూచించాలని తెలిపారు. ఏదేమైనా నీటి జలపాతాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# బెల్లంపల్లిలో ఎగిరిన కాంగ్రెస్ జెండా



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉత్కంఠ భరిత వాతావరణంలో జరిగింది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ మనోజ్ సమక్షంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చెందిన 7వ వార్డు కౌన్సిలర్ దావ స్వాతి చైర్ పర్సన్‌గా ఎందుకు అయ్యారు, అదే పార్టీకి చెందిన 17 వార్డు కౌన్సిలర్ రాగం శెట్టి సత్యనారాయణ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు 34 మంది, ఐదుగురు స్వతంత్రులు, ఒక బీజేపీ కౌన్సిలర్ కలిసి ఓటు వేశారు. 21మంది ఓట్లు ఇరువురికి వేశారు. క్యాంపు నుంచి ప్రత్యేక బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ముందుగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లతో ప్రత్యేక అధికారి మనోజ్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. సభ్యులు చేతులు పైకి లేపి ఓటు వేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ కూడా ఓటు వేశారు. అంతరం నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణలతో ప్రత్యేక అధికారి మనోజ్ ప్రమాణ స్వీకారం చేపించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.

## చైర్పర్సన్‌గా దావా స్వాతి
## వైస్ చైర్మన్‌గా రాగం శెట్టి సత్యనారాయణ

**హోరెత్తిన విజయోత్సవ సంబరాలు..**
మున్సిపల్ ఎన్నికల్లో విజయదుందుబీ మోగించిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు హోరెత్తయి. మున్సిపల్ చైర్ పర్సన్‌గా దావ స్వాతి, వైస్ చైర్మన్‌గా రాగం శెట్టి సత్యనారాయణ సోమవారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద సంబరాలు నిర్వహించారు. ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ విజయోత్సరాలు చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ఈ విజయోత్స రాలీ క్యాంప్ ఆఫీస్ వరకు సాగింది. ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణుల నినాదాలు సంబరాలను హోరెత్తించాయి. నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు చిలుముల శంకర్, నాతరి స్వామి, ముచ్చర్ల మల్లయ్య, నర్సింగరావు, సంతోష్ కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







### విద్యుత్ వినియోగదారుల
# పరిష్కార వేదిక

**సారంగాపూర్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** సారంగాపూర్ మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు పట్టణ ఏడిఈ శ్రీనివాసరావు తెలిపారు. నిర్వహ బుధవారం రోజున సారంగాపూర్ 33/11 సబ్ స్టేషన్ ఆవరణలో ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 01-00 గంట వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోబడతాయి. నిర్మల్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని సారంగాపూర్, లక్ష్మణచాంద, నిర్మల్ రూరల్, దిలావర్‌పూర్ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార ఫోరం చైర్ పర్సన్ నారాయణ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు. కావున వినియోగదారులు తమ సమస్యలను ప్రత్యక్షంగా వివరించి పరిష్కారానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# కన్నులపండుగగా శివపార్వతుల కల్యాణం



**జన్నారం, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని ఈర్ల గుట్టపై స్వయంబు వెలిసిన శ్రీశ్రీశ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయ ఆవరణలో శివపార్వతుల కళ్యాణం సోమవారం వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు ఆలయపూజారి భూమయ్య శివపార్వతులకు కళ్యాణం నిర్వహించారు కళ్యాణం అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నరసింహారావు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కంకాలమ్మ శివాలయ ఆలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ వేడుకల్లో ఆలయకమిటీ చైర్మన్ నరసింహారావు కోశాధికారి మల్లయ్య జుట్టు రాజన్న గౌరవ అధ్యక్షులు నర్సయ్య ఉపాధ్యక్షులు కనకయ్య ఆలయ కమిటీ సభ్యులు కొండయ్య సురేష్ మదిరే సతీష్ మహేందర్ అంజయ్య రాజన్న సతీష్ నరేష్ కృష్ణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** క్యాతనపల్లి మున్సిపల్ చైర్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక రసాభాసగా మారింది. గెలిచిన ఇరు పార్టీల సభ్యులు నూతన ప్రమాణస్వీకారానికి ఎవరు రాకపోవడంతో తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ రేపటికి వాయిదా వేశారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్ణీత గడువు కోరం సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో మండల తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ రేపటికి వాయిదా వేశారు. రేపు ఉదయం 11 గంటలకు ఇచ్చిన సమయానికి మున్సిపల్ ఎన్నికల యాక్ట్ ప్రకారం.. నూతన కౌన్సిలర్ లకు పదవీ ప్రమాణం తో పాటు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించబడుతుందని క్యాతనపల్లి మున్సిపాలిటీ ఓ ప్రకటన విడుదల చేశారు.



# కాగజ్‌నగర్ మున్సిపాల్
# చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా

### కోరం లేక వాయిదా వేస్తున్నట్లు
### ప్రకటించిన జిల్లా ఎన్నికల అధికారులు

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక వాయిదా పడింది. కోరం లేక పోవడంతో వాయిదా వాయిదా వేసినట్లు మున్సిపల్ అధికారులు ప్రకటించారు. మున్సిపల్ ఆఫీసుకు తెరాస కౌన్సిలరు 11, ఎంఐఎం 01, ఇండిపెండెంట్‌లు 02 1 మొత్తం14 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. కాంగ్రెస్ 09, బీజేపీ 05, స్వతంత్రులు 02 మొత్తం16 మంది కౌన్సిలర్లు గైరాజరయ్యారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు ఉండగా, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం 16 మంది కౌన్సిలర్లు కోరం అవసరం. తెరాస, ఎంఐఎం, స్వతంత్రుల తో పాటు 14 మంది సంవత్సరాలు మాత్రమే ఉండటంతో కోరం లేక వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. గురువారం తిరిగి నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల కోసం పట్టణ వాసులు ఎంతో ఆసక్తితో ఎదురు చూసినప్పటికీ కోరం లేక వారితో పడడంతో నిరుత్సాని గురయ్యారు. కాంగ్రెస్, బిజెపి, ఇద్దరు స్వతంత్రుల మధ్య చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో సయోధ్య కుదరకపోవడంతో ఆ పార్టీల కౌన్సిలర్లు గైరాజరైనట్లు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. గురువారం వారి మధ్య సయోధ్య కుదిరితే జరగనుంది. లేనిపక్షంలో మరింత జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఎంఐఎం కౌన్సిలర్‌ను బీఆర్ఎస్ నాయకులు కిడ్నాప్ చేసినట్లు ఆ పార్టీకి చెందిన నాయకులు బుధవారం కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినప్పటికీ ఎంఐఎం కౌన్సిలర్ బీఆర్ఎస్‌కౌన్సిలర్ల వెంట చైర్ పర్సన్ ఎన్నికకు మున్సిపల్ కార్యాలయానికి హాజరయ్యారు.



# కాంగ్రెస్ కుట్రలు సాగనివ్వం

### క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

**మంచిర్యాల, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడంఖాయం అని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా క్యాతంపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. గడువు సమయానికి కౌన్సిలర్లు రాలేదని అధికారులు రేపటికి వాయిదా వేశారు. ఈ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ కుట్రల రాజకీయాలకు వ్యతిరేఖంగా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బాల్క సుమన్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు ఇచ్చిన తీర్పును కాలరాసే విధంగా మంత్రి, కాంగ్రెస్ నాయకులలు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఎవరి ఎన్ని కుట్రలు చేసినా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండాను ఎగురవేస్తామని తేల్చిచెప్పారు.

# ప్రశాంతంగా మేయర్, చైర్మన్ల ఎంపిక ప్రక్రియ

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 1 నగరపాలక సంస్థ, 4 పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికలలో భాగంగా మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు జరిగిన ఎన్నికలలో గెలుపొందిన కార్పొరేటర్లతో మంచిర్యాల పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయ హాల్ లో ఎన్నికల పరిశీలకులు కె. గంగాధర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మేయర్ గా ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ గా చల్లా రమ్య లను ఎన్నుకున్నారని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, కమిషనర్ సంపత్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి చైర్ పర్సన్ గా దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ గా రాగంశెట్టి సత్యనారాయణ లను ఎన్నుకున్నారని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం అనంతరం చైర్ పర్సన్గా పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్గా నాయకపు వినయ్లను ఎన్నుకున్నారని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్గా దొంత అంజలి, వైస్ చైర్పర్సన్గా మోతుకూరి రాజేశ్వరి లను ఎన్నుకున్నారని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు ఎన్నికలు జరగగా సోమవారం రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేక ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను జిల్లాలో అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ల ప్రమాణ స్వీకారణాన్ని

# వెబ్కాస్టింగ్ ద్వారా పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ నూతన వార్డు కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెబ్కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ప్రత్యక్ష వీక్షణ చేస్తూ అధికారులకు అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రమాణ స్వీకారంతో పాటు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. వెబ్కాస్టింగ్ ద్వారా జవాబుదారీతనం మరింత పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, వార్డుల సమస్యలను గుర్తించి పట్టణాభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, ఐటి విభాగం అధికారులు వెబ్కాస్టింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## రాష్ట్రపతి నిలయంలో

# కూచిపూడి నృత్య ప్రదర్శన

**జన్నారం, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రపతి నిలయం కళసంధ్య ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక మహోత్సవం కళా వైభవంతో కళకళలాడింది. ఈ గౌరవనీయమైన వేదికపై నాటరాజ కళా క్షేత్రం జన్నారం, లక్సెట్టిపేట్ శాఖలకు చెందిన విద్యార్థులు తమ అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శనతో సభలోని ప్రతి ఒక్కరినీ మంత్ర ముగ్ధులను చేశారు. భారతీయ సాంప్రదాయ నృత్యరూపాలలో ప్రత్యేక స్థానం కలిగిన కూచిపూడిని విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో, భక్తి భావంతో ఆవిష్కరించారు. గురువు నర్మద కృషి, శిక్షణ, మార్గనిర్దేశంతో విద్యార్థులు ప్రతి అడుగులోనూ క్రమశిక్షణ, లయ, తాళ సమన్వయం, భావవ్యక్తీకరణలను సమర్థంగా ప్రతిబింబించారు. వారి ముద్రాభినయాలు, నేత్రాభినయాలు, హస్తముద్రలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రతి నృత్యాంశం భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ఆధ్యాత్మికతలను ప్రతిబింభించేలా సున్నితంగా రూపుదిద్దుకుంది. వేదికపై విద్యార్థుల ఆత్మవిశ్వాసం, సమన్వయం, శ్రద్ధ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి సంగీతానికి అనుగుణంగా వారు చేసిన నృత్య కదలికలు సభలో కళాత్మక వాతావరణాన్ని సృష్టించాయి. సభకు హాజరైన ప్రముఖులు, కళాభిమానులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి నిలయం వంటి అత్యంత గౌరవనీయమైన ప్రదేశంలో ప్రదర్శన ఇవ్వడం తమకు ఎంతో గర్వకారణమని, ఇది విద్యార్థుల కృషికి లభించిన గొప్ప గుర్తింపని గురువర్యులు నర్మద ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన నాటరాజ కళాక్షేత్రం యొక్క కళా ప్రస్థానానికి మరొక విశిష్ట ఘట్టంగా నిలిచింది. గురువు, శిష్యుల సమిష్టి కృషి ఫలితంగా ఈ నృత్య ప్రదర్శన సాంస్కృతిక వేదికపై చిరస్మరణీయంగా నిలిచిపోనుంది అని అన్నారు.

## రేపటినుండి వార్డు సభ్యులకు

# శిక్షణ తరగతులు

**జన్నారం, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని 29 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు మండల కేంద్రంలోని రైతువేదికలో ఉదయం తొమ్మిది గంటలనుండి సాయంత్రం నాలుగు గంటలవరకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని శిక్షణను మూడు దశల్లో నిర్వహించబడుతుందని ప్రతిదశలో ఐదురోజుల పాటు శిక్షణ ఇవ్వబడుతుందని మొదటిదశ శిక్షణ రేపటి నుండి ప్రారంభమై శనివారంవరకు కొనసాగుతుంది కావున వార్డు సభ్యులందరూ శిక్షణ తరగతులకు హాజరు కావాలని జన్నారం ఎంపీడీవో అన్నారు

## భారత సైన్యంలో

# అగ్నివీర్ కొలువులు

**దరఖాస్తుల ఆహ్వానం -ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

దేశసేవ చేయాలనుకునే యువతకు భారత సైన్యంలో చేరేందుకు అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. 2027 రిక్రూట్మెంట్ సంవత్సరానికి సంబంధించి అన్ని విభాగాల్లో అగ్నివీర్ పోస్టుల భర్తీకి ఆర్మీ నోటిఫికేషన్ విడుదలైందన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ www.joinindianarmy.nic.inలోనమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ ఫిబ్రవరి 13, 2026 నుండి ఏప్రిల్ 01, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు.

# రాబరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్, రిమాండ్



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ వెనుక భాగంలో జరిగిన రాబరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలిపారు. ఈ ఘటనపై టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత శనివారం రాత్రి గుమ్మడి సాయికిరణ్ అనే బాధితుడు తన విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా మార్కెట్ యార్డ్ వెనుక భాగంలో నిందితులు వసీం ఖాన్ (24), అఫ్రోజ్ ఖాన్ (30) అతన్ని అడ్డగించి డబ్బులు ఇవ్వాలని బెదిరించారు. బాధితుని వద్ద డబ్బులు లేకపోవడంతో అతని బైక్పై ఎక్కి సమీప కిరాణా షాపుకు వెళ్లి మొబైల్ ఫోన్ తాకట్టు పెట్టి సిగరెట్లు తీసుకున్నారు. అనంతరం సిగరెట్టుతో బాధితుడిని కాల్చి గాయపరిచి బైక్పై పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన టూ టౌన్ పోలీసులు నిందితులను పట్టుకుని వారి వద్ద నుంచి దోపిడీ చేసిన సెల్ఫోన్ మరియు బైక్ను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడిపై ఇదివరకే ఇలాంటి నేరాల కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు వెల్లడించారు. ఇలాంటి నేరాలపై జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీస్ సిబ్బంది క్రాంతి, కిషన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి కోసం రోడ్డెక్కిన విద్యార్థినులు

**ప్రిన్సిపాల్ వేధింపులపై విద్యార్థుల ఆందోళన**
**మౌలిక వసతులు లేక ఇబ్బందులు**
**పడుతున్నమని నిరసన తెలిపిన విద్యార్థులు**

**తిర్యాణి, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తిర్యాణి మండలంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులు రోడ్డెక్కారు. కొన్ని ఏళ్ల నుంచి నీటి సమస్య ఉన్నప్పటికీ, పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకు పోయినా ఎవరు పట్టించుకోక పోవడంను నిరసిస్తూ విద్యార్థినులు పాఠశాల నుంచి ఖాళీ బకెట్లతో బయటికి వచ్చి ర్యాలీగా కుమరం భీం చౌరస్తా అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయంకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి నీటి సమస్య ఉన్నప్పటికీ, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎవరు పట్టించుకోకపోవడంతో విద్యార్థినులు ఆందోళన చేశారు. పాఠశాల నుంచి ఖాళీ బకెట్లతో బయటికి వచ్చి ర్యాలీగా కుమరం భీం చౌరస్తా అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు కూడా సక్రమంగా అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. నీరు రాకపోవడంతో స్నానాలకు, ఇతర అవసరాల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఈ విషయమై ప్రిన్సిపాల్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రిన్సిపాల్ సమయ పాలన పాటించడం లేదని ఉద్యోగరీత్యా బెల్లంపల్లి నుంచి ప్రయాణం సాగిస్తూ గురుకులంలో పిల్లల అవస్థలు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. విషయం తెలుసుకున్న గిరిజన సంఘాల నాయకులు గుణవంతరావు, మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్, కమల, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు విద్యార్థుల ధర్నాకు మద్దతు ప్రకటించారు. సుమారు నాలుగు గంటల పాటు ఎండలో కూర్చుని నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఒక దశలో ఎండ వేడిమికి తట్టుకోలేక ముగ్గురు విద్యార్థినులు స్పృహ కోల్పోవడంతో 108 వాహనంలో తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే స్పందించిన ఆర్సీవో సమస్య పరిష్కారించాలని డీసీవో రమ్యకృష్ణను విద్యార్థుల దగ్గరికి పంపించారు. ఆమె అక్కడికి చేరుకుని విద్యార్థిణులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మల్లేష్, ఏఈ కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద నుంచి మున్సిపల్ చైర్మన్‌గా ఆకాష్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్, నిరుపేద కుటుంబం నుండి వచ్చి, విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ఎదిగి, ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి తొలి చైర్మన్‌గా ఎన్నికైన మెంగ్రే ఆకాష్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకాష్, తన ఎన్నికకు సహకరించిన ఔటర్ మహాశయులకు, ఎమ్మెల్యే కోవ లక్ష్మీకి, బీఆర్ఎస్ కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రణయ్ కుమార్ ఆకాష్ ఎన్నికకు తనవంతు సహాయ సహకారాలు అందించారు.

## బెల్లంపల్లి వైస్ చైర్మన్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన 17వ వార్డు కౌన్సిలర్ రాగం శెట్టి సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు కొలిపాక శ్రీనివాస్, మైనార్టీ నాయకులు కలిసి శాలువా కప్పి సన్మానించారు. 17, 18 వార్డులలోని సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి చేయాలని కోరారు. వైస్ చైర్మన్ రాగం సత్యనారాయణ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో శిక్షణకు కాసిపేట ఎంపీడీవో సత్యనారాయణ

**కాసిపేట, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండల ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి వెళ్లారు. ఫిబ్రవరి 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఆరు రోజుల పాటు శిక్షణ ఉండనుండగా రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురు ఎంపీడీవోలను ట్రైనింగ్ కోసం ఎంపిక చేయగా మంచిర్యాల జిల్లా నుంచి కాసిపేట ఎంపీడీవో సత్యనారాయణ సింగ్‌ను శిక్షణకు ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ రాయపూర్‌లోని టీపీఎస్ఐపీ, ఆర్డీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆర్డీ కార్యక్రమాల్లో సమృద్ధిగా బ్లాక్‌లు నిర్మించేందుకు, సామర్థ్య



అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో పూర్తి సాఫల్యం సాధించే కార్యక్రమాలపై శిక్షణ పొందనున్నారు.

## ఆకర్షణగా నిలిచిన బీజేపీ కౌన్సిలర్లు



**నిర్మల్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి బీజేపీ కౌన్సిలర్లు ప్రత్యేక వేషధారణతో వచ్చారు. ఎన్నికల్లో మొత్తం 13 మంది కౌన్సిలర్లు విజయం సాధించగా కాషాయపు కాషాం రంగు టోపీ, కండువా ధరించి ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. అంతకుముందు బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వక కలిసిశారు.



## మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు

**నిర్మల్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేసింది. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు సీఐ నైలు ఆధ్వర్యంలో మూడంచెల భారీకేర్లను నిర్మించారు. కౌన్సిలర్లకు విఐపిలకు మాత్రమే లోనికి ప్రవేశం కల్పించారు. మీడియాపై హాస్టల్ విధించారు. పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించకుండా పోలీసులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఐడి కార్డు పాస్ ఉన్నవారికి లోనికి అనుమతించారు.

## ఎన్నికల కోడ్ ఎత్తివేత

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తక్షణమే ఉపసంహరించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులకు నిర్వహించిన పరోక్ష ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసినందున మున్సిపాలిటీ పరిధిలో అమలులో ఉన్న ఎన్నికల నిబంధనలు ఇకపై వర్తించవని స్పష్టం చేశారు. ఈ సమాచారాన్ని ప్రజలకు సంబంధిత వర్గాలకు విస్తృతంగా చేరవేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.



## వేలాలలో భక్తుల రద్దీ



**జైపూర్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
మహాశివరాత్రిని పుర స్కరించుకుని మండలంలోని వేలాల గ్రామంలో భక్తుల రద్దీ కొనసాగింది. ఆదివారం గుట్టపైన గట్టు మల్లన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు సోమవారం తెల్లవారుజా మున గుట్ట కిందకు పయనమయ్యారు. వేలాల గ్రామంలోని మల్లికార్జున స్వామిని దర్శించుకోడానికి ముందుగా గోదావరి పుష్కరఘాట్ వద్ద పుణ్యస్నానాలు ఆచరించి ఆలయం వద్ద బా రులు తీరారు. ఆయాప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బోనాలు వండి స్వామికి నైవేద్యం సమర్పించారు. మరికొంత మంది భ క్తులు గొర్రె పిల్లలతో గోదారమ్మకు మొక్కులు చెల్లించుకున్నా రు. గోదావరి సమీపాన భక్తులు తలనీలాలు సమర్పించారు. మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. క్యూలైన్‌ల కోసం ఏర్పాటు చేసిన చలువ పందిర్లు భక్తులతో నిండిపోయాయి. సుమారు 3 లక్షల మందికి పైగా భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకు న్నట్లు ఆలయ ఈవో రమేష్ పేర్కొన్నారు. జాతరలో లక్ష్మీదేవర పూనకాలతో ఆలయ ప్రాంగణం హోరెత్తింది. మహిళలు మల్లికార్జున స్వామికి బోనాలు వండి నైవేద్యంగా సమర్పించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, జైపూర్ సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ రా జశేఖర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు పోలీసులు కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి జాతర ప్రదేశాలను, రద్దీ ప్రాంతాలను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. గోదావరి వద్ద స్నానాలు చేసే భక్తులకు ఇబ్బందులు లేకుండా నల్లాలను ఏర్పాటు చేశారు. వేలాల గ్రామ ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్, ఎంపీవో శ్రీపతి బాపురావు జాతర పనులను పరిశీలిస్తూ గ్రా మంలో, గోదావరి వద్ద పారిశుధ్యలోపం తలెత్తకుండా పంచాయతీ సిబ్బందితో చర్యలు చేపట్టారు. మంచిర్యాల, గోదావరిఖని, మంథని డిపోల నుంచి ఆర్టీసీ బస్సులు నడవగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్షల సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్యం, ఏకాగ్రతను దృష్టిలో ఉంచుకుని, వారికి ప్రోటీన్లతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. వార్షిక పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులు 100 శాతం హాజరయ్యేలా చూడాలని, ముఖ్యంగా ఉదయం వేళల్లో విద్యార్థులు సమయానికి పాఠశాలకు వచ్చేలా ఎం.ఇ.ఓలు పర్యవేక్షించాలని సూచించారు. ఫిబ్రవరి 18 నుండి జరగాల్సిన ప్రీ-ఫైనల్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథావిధిగా జరుగుతాయని, ఉపాధ్యాయులందరూ దీనికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు స్థానికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న వ్యక్తులతో మోటివేషన్ క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ఏడాది తరహాలోనే విద్యార్థులు త్వరగా నిద్రలేచి చదువుకునేలా ఉపాధ్యాయులు 'వేకప్ కాల్స్' ద్వారా వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కోసం ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులందరూ 100 శాతం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, డి.సి.బి సెక్రటరీ గజేందర్, ఏ.ఎం.ఓ అజయ్, ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లు, మండల విద్యా శాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణను ప్రారంభించిన జీఎం

**రెబ్బెన, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
రెబ్బెన మండలం గోలేటిలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్నభారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ప్రథమ చికిత్స, హైక్ కార్యక్రమాన్ని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరై స్కౌట్ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవా అత్యవసర పరిస్థితుల్లో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ సేవలు గొప్పవని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు, స్వయం కృషితో ఎదగడం, శారీరక, మానసికంగా ధృడత్వం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా




పెంపొందుతాయన్నారు. ప్రథమ చికిత్స చేయడం ప్రతి విద్యార్థి నేర్చుకోవాలని సూచించారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులకు యునిఫామ్స్ పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు జరిగినప్పుడు అధించే సహాయం, ప్రథమ చికిత్స, కొత్త ప్రదేశాల్లో చాకచక్యంగా ప్రయాణించడం వంటి సేవా కార్యక్రమాలపై మూడు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటియూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, డీజీఎం సివిల్ ౫ాఖ మదీనా భాషా, సీనియర్ పీఓడీ ప్రశాంత్ ,ప్రధానోపాధ్యాయుడు ఎం రవితేజ, వ్యాయమ ఉపాధ్యాయుడు బాస్కర్, అన్ని ఏరియాల సింగరేణి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



### ఎన్నికల సాధారణ పరిశీలకుడు

# హనుమంత్ నాయక్‌ను సన్మానించిన కలెక్టర్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకుడు హనుమంత్ నాయక్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సి పల్ కమిషనర్ రాజు, మెప్మా పీడీ సీవీఎన్ రాజుపాల్గొన్నారు.

### భర్త ప్రాణాల కోసం

# భార్య మంగళ సూత్రం తాకట్టు

**బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
భర్త ప్రాణాలను దక్కించుకునేందుకు తాళిబొట్టు తాకట్టు పెట్టిన ఘటన ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్‌లో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బోయన్‌పల్లి (బుకా) సుమిత్ (30) అనే యువకుడు మూడునెలల క్రితం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆపరేషన్ కోసం అప్పుల పాలయ్యారు. "ఆపరేషన్ అయింది. ఇక బాగుపడతాడు" అనుకునే లోపే కొత్త కష్టాలు మొదలయ్యాయి. అతని శరీరంలో రక్తం తగ్గిపోవడం, వాపులు రావడం, నడవలేని స్థితి... కుటుంబం మళ్లీ ఆసుపత్రుల దారి పట్టింది. శనివారం ఆదిలాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. అక్కడి నుంచి నిమ్స్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా అక్కడ చేర్చుకోలేమని చెప్పడంతో కుటుంబం కళ్ల ముందే ఆశలు కూలిపోయాయి. చివరకు హైదరాబాద్‌లోని నిమ్స్‌లో సోమవారం అర్ధరాత్రి 3 గంటలకు చేర్పించారు. కానీ అక్కడ కూడా పరీక్షలు, మందులు, రక్తం అన్నింటికీ డబ్బే ఆధారం. చేతిలో చిల్లిగవ్వ లేదు. అప్పు అడగడానికి కూడా ఎవ్వరూ మిగలలేదు. మానవత్వంతో ముందుకొచ్చే దాతలు, ప్రజాప్రతినిధులు, సేవాసంస్థలు చేయూతనిస్తే ఓ ప్రాణం నిలుస్తుంది. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలనే వారు 9951874320కి సంప్రదించగలరు.



### వైద్యుల ఔదార్యం

# తల్లి బిడ్డలకు క్షేమం

**నిర్మల్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని సప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు నాలం స్వప్న శశికాంత్ భక్తుల పట్ల ఉదారత చాటుకున్నారు. దిలావర్‌పూర్ మండలం కదిలి అన్నపూర్ణ ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు తల్లి బిడ్డలకు పాలిచ్చే కేంద్రాలను ఏర్పాటు చేశారు. చిన్నపిల్లలకు పాలిచ్చేందుకు తల్లులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న వైద్యులు సుమారు లక్ష రూపాయలతో పాలిచ్చే విడిది గదులను స్వచ్ఛందంగా ఏర్పాటు చేసి తమ ఉదారతను చాటుకున్నారు. వైద్యులను పూజారులు పంచాక్షరి శంకర్ ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రావు, భక్తులు అభినందించారు.

### రమణీయం

# శివపార్వతుల కల్యాణం

**వాంకిడి, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండల కేంద్రలోని శివాలయంలో సోమవారం శివపార్వతుల కల్యాణం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణల అనంతరం అర్చకులు నారాయణమూర్తి, మనోజ్‌పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణోత్సవాన్ని జరిపించారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవం సం దర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పుష్పాలతో అలంకరించా రు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం నిర్వహించారు. శివాలయ ప్రాంగణంలో రెండోరోజు



మహాశివరాత్రి జాతర కొనసాగింది. సోమవారం భక్తులు భారీగా తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చు కున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి జాతరకు తరలిరావడంతో ప్రజలతో జాతర ప్రాంగణం కిటకిటలాడింది. మహిళలు, పిల్లలు, యువతీయువకులు జాతరలో తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకున్నారు. జాతరలో వెలిసిన రంగుల రట్నాలు, బ్రేక్‌డ్యాన్స్, రైలుబండి, తదితర ఆటల చక్రాలతో పిల్లలు సందడి చేశారు.



# కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట

## పాలకవర్గ ప్రమాణ స్వీకారం వాయిదా

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీవద్ద సోమవారం ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. మున్సిపాలిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలోనికి వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులు అడుకోవడంతో ఇరు పార్టీల కార్యకర్తలకు తోపులాట జరిగింది. తాము వాహనాల్లోనే లోనికి వెళ్తామంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు, లేదు నడిచే వెళ్లాలంటూ కాంగ్రెస్ నాయకులు పట్టుబట్టడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి డీసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం చుట్టూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ పరిస్థితుల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం సోమవారం వాయిదా పడింది. నిర్దిష్టమైన సమయానికి కోరం సభ్యులు హాజరుకాకపోవడంతో ప్రమాణ స్వీకారాన్ని వాయిదా వేసినట్లు మందమర్రి తహసీల్దార్ సతీష్ తెలిపారు. దీంతో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అధికారుల తీరుకు నిరసనగా మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. తమ అభ్యర్థులను ప్రలోభాలకు గురి చేసేందుకే మంత్రి వివేక్ వెంకటస్వామి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారంటూ ఆందోళనకు దిగారు. మరోవైపు మంచిర్యాల డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్కసుమన్‌ను అరెస్టు చేయాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. గోబ్యాక్ బాల్కసుమన్ అంటూ కాంగ్రెస్ నాయకులంతా మున్సిపల్ కార్యాలయంలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు చేజారుతున్నట్లు అయింది. దీంతో పోలీసులు కాంగ్రెస్ నాయకులను చెదరగొట్టారు. పోలీసుల తీరుపై డీసీసీ అధ్యక్షుడు డీజీపీకి, ఐజీకి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.






## నిర్మల్ మున్సిపాలిటీలో
# చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు ఏకగ్రీవం

**మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా అప్పాల కావ్య**
**వైస్ చైర్మన్‌గా అప్పాల గణేష్ చక్రవర్తి**

**నిర్మల్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ ప్రశాం తంగా పూర్తైంది. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నియమించిన అధికారిగా పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 42 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సమావేశానికి జనరల్ అబ్జర్వర్ వీరారెడ్డి హాజరయ్యారు. కోరం పూర్తి కావడంతో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. చైర్‌పర్సన్‌గా అప్పాల కావ్య ఎన్నికయ్యారు. ప్రతిపాదకుడిగా కత్తి నరేందర్, బలపరిచిన వారిగా ఎం.డి. ఇమాన్ ఉల్లా ఉన్నారు. వైస్ చైర్‌పర్సన్‌గా అప్పాల గణేష్ చక్రవర్తి ఎన్నికయ్యారు. ప్రతిపాదకుడిగా తాజ్ అద్దీన్, బలపరిచిన వారిగా గొల్లా గోపినాథ్ ఉన్నారు. ప్రత్యేక అధికారి ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించి సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డి.ఈ. హరి భువన్, తహసిల్దార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**చదివింది వృక్షశాస్త్రం.. సేవకు రాజకీయ శాస్త్రం...**
నిర్మల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన దంపతులు ఉన్నత విద్య వంతులే. చైర్‌పర్సన్‌గా ఎన్నికైన అప్పాల కావ్య ఎమ్మెస్సీ వృక్ష శాస్త్రంలో పట్టా సాధించగా, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన అప్పాల గణేష్ చక్రవర్తి న్యాయ శాస్త్రంలో బీఏ ఎల్ఎల్బి పూర్తి చేశారు. ఇద్దరు ఉన్నత విద్యావంతులు కావడంతో రాజకీయ కుటుంబ నేపథ్యం. మున్సిపల్ పాలకవర్గంలో నాలుగు సార్లు ఆ కుటుంబానికి సంబంధించిన సభ్యులే అధ్యక్షులుగా పని చేయడంతో పూర్తి అవగాహన ఉంది. ఎన్నికల సందర్భంగా వారు మాట్లాడుతూ... నిర్మల్ పట్టణంలో అవినీతి రహిత పాలన అందిస్తామని. కోతులను తరిమికొడతామని, పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన. ప్రతిరోజు మార్నింగ్ వాక్, ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఇది తమ విజయం కాదని ప్రజల విజయమని ప్రజల కోసం కష్టపడి పని చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు.



# ఆసిఫాబాద్ బల్దియా పీఠం బీఆర్ఎస్‌దే

- చక్రం తిప్పిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- సొంత పార్టీకి షాక్ ఇచ్చిన కాంగ్రెస్ కౌన్సిలర్
- అందరి అంచనాలు తారుమారు
- కాంగ్రెస్ నాయకులపై సస్పెన్షన్ వేటు




**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఆసిఫాబాద్ మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ దక్కించుకుంది. స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి చక్రం తిప్పడంతో చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులు బీఆర్ఎస్‌కే దక్కాయి. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్‌గా మెంగ్రె అకాష్, వైస్ చైర్మన్‌గా ఎండీ ఆహ్మద్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం అవరణలో సోమవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేకాధికారి, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ గజానంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు హాజరయ్యారు. మొదట గెలుపొందిన అభ్యర్థులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం 12:30 గంటలకు చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికలు నిర్వహించారు. మున్సిపాలిటీలో 20 వార్డులుండగా మ్యాజిక్ ఫిగర్ 11 కావాల్సి ఉంది. కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అబ్దుల్లా, బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థిగా మెంగ్రె ఆకాష్ పేర్లను అయా పార్టీల అభ్యర్థులు ప్రతిపాదించి బలపరిచారు. అబ్దుల్లాకు మద్దతుగా ఆరుగురు కాంగ్రెస్ పార్టీ, నలుగురు స్వతంత్రులు మాత్రమే చేతులు లేపారు. 13వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండా స్నేహ మాత్రం అబ్దుల్లా అభ్యర్థిత్వాన్ని సమర్థించలేదు. ఆ తర్వాత బీఆర్ఎస్ చైర్మన్ మెంగ్రె ఆకాష్ అభ్యర్థిత్వాన్ని ఎక్స్ అఫీషియో ఓటు కలిగిన ఎమ్మెల్యే కోవ లక్ష్మితో పాటు తొమ్మిది మంది బీఆర్ఎస్ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ గుండా స్నేహ బీఆర్ఎస్ అభ్యర్థి అకాష్‌కు మద్దతు తెలపడంతో 11 మంది మెజార్టీ సభ్యులు చేతులు లేపారు. దీంతో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్‌గా బీఆర్ఎస్‌కు చెందిన మెంగ్రె ఆకాష్ ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఆ తర్వాత వైస్ చైర్మన్‌గా బీఆర్ఎస్‌కు చెందిన ఎండీ ఆహ్మద్‌కు కూడా 11 మంది చేతులు లేపి బలపరచడంతో వైస్ చైర్మన్‌గా ఆహ్మద్‌ను ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ కౌన్సిలర్ అనూహ్యంగా మద్దతు తెలపడంతో అందరి అంచనాలు తారుమారయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులు షాక్ ఇస్తారన్నా టెన్షన్‌లో ఉన్న కాంగ్రెస్ నేతలకు సొంతపార్టీ కౌన్సిలర్ స్నేహ షాక్ ఇవ్వడంతో అధికార పార్టీ చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులను దక్కించుకొలేకపోయింది.

**నాటకీయ పరిణామాల మధ్య ఎన్నిక...**
ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక నాటకీయ పరిణామాల మధ్య సాగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యులు వేర్వేరుగా తమ వాహనాల్లో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈసమయంలో ఎవరెవరికి మద్దతు ఇస్తారో తెలియని పరిస్థితి కనిపించింది. కాంగ్రెస్ క్యాంపులో 11 మంది సభ్యులు ఉండగా స్వతంత్ర అభ్యర్థుల వ్యవహారశైలిపైనే అనుమానాలు వ్యక్తమవ్వగా వారు ఓటు ఎటు వేస్తారనే చర్చ వినిపించింది. ఈ అనుమానాలకు తగ్గట్టుగానే కొంత మంది కౌన్సిలర్లు లోనికి వెళ్లేందుకు ససేమేర అనడంతో అధికార పార్టీ నాయకులు ఎలాగోల నచ్చజెప్పిలోనికి పంపించారు. ఈ పరిస్థితుల్లో స్వతంత్రులు తమకు ఓటు వేస్తారో లేదోనన్న ఆందోళన అధికార పార్టీలో నెలకొంది. చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక సమయంలో నలుగురు స్వతంత్రులు కాంగ్రెస్‌కు మద్దతిచ్చినప్పటికీ సొంత పార్టీ కౌన్సిలర్ గుండా స్నేహ బీఆర్ఎస్‌కు మద్దతు పలకడం అధికార కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపింది. ఎమ్మెల్యే కోవ లక్ష్మి చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులను దక్కించుకునేందుకు చక్రం తిప్పడంలో సఫలీకృతం అయ్యారు.

**అంతర్మథనంలో కాంగ్రెస్...**
మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులను బీఆర్ఎస్ దక్కించుకోవడం అందుకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మద్దతు తెలపడంతో కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతర్మథనంలో పడ్డారు. ఈ అనూహ్య పరిణామాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకొలేకపోతున్నారు. కాంగ్రెస్‌లోని వర్గపోరే ఈ పరిణామాలకు దారి తీసిందని పలువురు చర్చించుకుంటున్నారు. పార్టీ నాయకులు ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు వ్యవహారం, ప్రచారంలో వైఫల్యం చెందినట్లు స్పష్టమవుతోంది. కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడంతో మాజీ డీసీసీ ప్రెసిడెంట్ విశ్వప్రసాద్ ఇంటివద్ద పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి డీసీసీ అధ్యక్షురాలు సుగుణను రాజీనామా చేయాలని నిలదీశారు. పార్టీకి వెన్నుపోటు పొడిచిన నాయకులను సస్పెండ్ చేయాలని పట్టుబట్టారు. దీంతో కాంగ్రెస్ విప్ ధిక్కరించి బీఆర్ఎస్‌కు ఓటు వేసిన 13వ వార్డు కౌన్సిలర్ గుండా స్నేహ, అమె భర్త, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, తిర్యాణి మండల అధ్యక్షుడు అనిల్‌గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెన్షన్ ఉత్తర్వులను పీసీసీకి పంపిస్తున్నట్లు తెలిపారు.

**కాంగ్రెస్ వైఫల్యమే గెలుపునకు నాంది : ఎమ్మెల్యే కోవ లక్ష్మి**
అధికార కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాల్లో ప్రజలకు ఏమి చేయలేదని అదే మా గెలుపునకు నాందిగా నిలిచిందని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల అనంతరం విలేకరులతో మాట్లాడారు. చైర్మన్ ఎన్నికల్లో తమకు సహకరించిన కాంగ్రెస్ అభ్యర్థి ఆ పార్టీతో ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు. దీంతో విసుగు చెంది తమ పార్టీకి మద్దతు తెలిపిందని అమెకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## ఖానాపూర్ మున్సిపల్
# చైర్మన్ ఎన్నిక వాయిదా

**ఖానాపూర్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ బల్దియా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఉత్కంఠంగా మారాయి. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం సోమవారం అధికారులు పోలీస్ బందోబస్తుతో ఏర్పాట్లు చేశారు. సోమవారం పదకొండు గంటలకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉండగా మధ్యాహ్నం 1:30 వరకు కౌన్సిలర్లు పూర్తిస్థాయిలో ఎన్నికల కేంద్రానికి రాలేకపోయారు. ఫోరమ్ లేకపోవడంతో రేపటికి చైర్మన్ ఎన్నిక వాయిదా వేస్తున్నట్టు స్పెషల్ ఆఫీసర్, ముఖ్య ప్రణాళిక అధికారి వెల్లడించారు . కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి తో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ ఎన్నికల కేంద్రంలోకి వెళ్లారు. హాజరైన కాంగ్రెస్ అభ్యర్థులు, కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్ ఎన్నికకు 1/3 సభ్యుల హాజరు తప్పనిసరి. అయితే బీఆర్ఎస్ కి చెందిన నలుగురు, బీజేపీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు క్యాంపుల నుంచి ఎన్నికల కేంద్రానికి రాలేకపోయారు. నూతనంగా ఎన్నికైన సదరు కౌన్సిలర్లు ఎన్నిక కేంద్రానికి రాకపోవడంతో ఖానాపూర్ మున్సిపాలిటి చైర్మన్ ఎన్నికల రసవత్తరంగా మారింది. కాంగ్రెస్ పార్టీని ఓడించే ఆలోచనతో బీఆర్ఎస్, బీజేపీలో ఒకటయ్యాయి. అయితే చైర్మన్ పదవి విషయంలో ఈ రెండు పార్టీల నడుమ సమన్వయం కుదరకపోవడంతో సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు నూతన ఎన్నికైన బీజేపీ, బీఆర్ఎస్ (అభ్యర్థులు)కౌన్సిలర్లు హాజరు కాలేకపోయారు. మధ్యాహ్నం ఒకటిన్నర వరకు మున్సిపల్ ఎన్నికల కేంద్రానికి రాకపోవడంతో అధికారులు చైర్మన్ ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.






# కొలువుదీరిన పాలకవర్గాలు

**మునిసిపాలిటీల్లో ముగిసిన ప్రమాణ స్వీకారం**
**జిల్లాలోని నాలుగు బల్దియాలు కాంగ్రెస్ కైవసం**
**అంతర్గత కుమ్ములాటలతో క్యాతన్‌పల్లిలో వాయిదా**

**మంచిర్యాల, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
మునిసిపల్ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవం, చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక ప్రక్రియ కూడా విజయవంతంగా ముగిసింది. దీంతో ఏడాదిగా ప్రత్యేక అధి కారుల పాలనలో కొనసా గిన బల్దియాలకు కొత్త పాలక వర్గాలు వచ్చినట్ల యింది. మంచిర్యాల కార్పొరేషన్‌లో ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు సభ్యుల తో ప్రమాణ స్వీకారం చేయించగా, బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట మునిసిపాలిటీల్లో ఆయా మండలాల తహసీ ల్దార్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల కార్పొరే షన్ తోపాటు బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట మునిసిపాలి టీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మునిసిపల్ ఎన్నికల ఫలితాలలో మంచిర్యాల కార్పొరేషన్, చెన్నూరు, లక్షెట్టిపేట మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దాటి స్పష్టమైన మెజారిటీ రావడంతో అవి మూడు బల్దియాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో అధికార కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రావడంతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు సొంతం చేసుకుంది.

**బెల్లంపల్లిలో ఎగిరిన కాంగ్రెస్ జెండా....**
బెల్లంపల్లి మునిసిపాలిటీలో చివరి వరకు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎ న్నికల ఫలితాల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు సమానంగా సీట్లు రావ దంతో చైర్మన్ పదవిని అలంకరించాలని రెం డు పార్టీల నాయకులు పట్టుబట్టారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ అప్రమత్తమై ఎన్నికల్లో గెలిచిన స్వతంత్ర అభ్య ర్థులు ఐదుగురిని, బీజేపీ అభ్యర్థి మద్దతుతో పాటు ఎక్స్‌అఫిషి యోగా ఎమ్మెల్యే కూడ గట్టడంతో కథ సు ఖాంతం అయింది. కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 21కి చే రుకొని మ్యాజిక్ ఫిగర్ దాటడంతో ఎట్టకేలకు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను అధికార పార్టీ తన ఖాతాలో వేసుకుంది.

**క్యాతన్‌పల్లిలో ఒకరోజు వాయిదా...**
క్యాతన్‌పల్లి మునిసిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక తోపాటు సభ్యుల ప్రమాణ స్వీకారం ఒకరోజు వాయిదా పడింది. ప్రమాణ స్వీకార సమయాన్ని ఎన్ని కల అధికారు లు ఉదయం 11 గంటలుగా నిర్ణయిం చారు. 12.15 గం టల వరకు కూడా కాంగ్రెస్, బీఆర్ ఎస్, సీపీఐ సభ్యులు చేరుకోకపోవడంతో ప్రమాణ స్వీ కార కార్యక్రమం వాయి దా పడింది. మిత్ర పక్షాలైన బీఆర్‌ఎస్, సీపీఐ సభ్యులను కాంగ్రెస్ నాయకులు సమయానికి రాకుండా అడ్డుకోవడం తో ఈ పరిస్థితి నెల కొందనే ప్రచారం జరుగుతోంది. 22 వార్డులున్న ము నిసిపాలిటీలో అధికార పార్టీకి 6, బీఆర్ ఎస్‌కు 11, సీపీఐకి 4, స్వతంత్రులకు ఒక సీటు వచ్చింది. ఇక్కడ కాంగ్రెస్ ద్వితీయ స్థానంలో నిలవడానికి ఆ పార్టీ స్వయం కృపాపరాదమే కారణమన్న వ్యాఖ్యలు విని పిస్తు న్నాయి. తిరిగి మంగళవారం సభ్యుల ప్రమాణ స్వీకారాణికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**తొలి మేయర్‌గా ధరణి మధుకర్...**
మంచిర్యాల కార్పొరేషన్‌గా తొలి మేయర్‌గా 32 ఏళ్ల యువకుడైన నస్పూర్‌కు చెందిన మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన ధరణి మధుకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. బీఏ చదివిన ఆయన ఒక పర్యాయం వ్యవసాయ సహ కార సంస్థ డైరెక్టర్‌గా పని చేశారు. కాం గ్రెస్‌లో చురుకైన నాయకుడు, కలు పుగోలు వ్యక్తిగా పేరుం ది. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుకు అత్యంత సన్నిహితుడు, నమ్మకస్తుడు కావడంతో మేయర్ పదవి వరించింది.

**కార్పొరేటర్ల ప్రమాణస్వీకారోత్సవం...**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ల స్వీకారం సోమవారం చేపట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యా లయంలో అధికార ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎన్నికల పరిశీలకులు గంగాధర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో శ్రీనివాస్ ప్రమాణ స్వీకారమహోత్స వాన్ని నిర్వహించగా ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఎ మ్మెల్యే ప్రేంసాగర్‌రావు హాజరయ్యారు. ఆర్డీవో, ఎన్నిక ల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తొలుత 60 మంది అ భ్యర్థులుతో కార్పొరేటర్లుగా ప్రమాణస్వీకారం చేయిం చారు. అనంతరం మొదటగా 14వ డివిజన్ అభ్యర్థి తూముల నరేశ్, 32వ డివిజన్ అభ్యర్థి ధరణి మధూ కర్‌ను మేయర్ ప్రతిపాదించారు. దీంతో 11వ డివిజన్ అభ్యర్థి సుధమల్ల హరిక్రిష్ణ, 21వ డివిజన్ అభ్యర్థి జో గుల సదానందం, 15వ డివిజన్ అభ్యర్థి చింతపండు శ్రీనివాస్, గంగావరపు వెంకటేశ్వర్లు, ఎండీ ఖలీద్‌లు బలపరుచగా ఆర్డీవో శ్రీనివాస్ ఐదు నిమిషాల సమయంతో ఎవరైన నామినేషన్ వేయవచ్చునని సూచిం చారు. డీసీసీ మాజీ అధ్యక్షురాలు విప్ జారీ చేశారు. దీంతో నామినేషన్‌కు దరఖాస్తులు రాకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు మేయర్‌గా ధరణి మధుకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటిం చారు. అనంతరం 54వ డివిజన్ అభ్యర్థి సల్ల రమ్యను డిప్యూటి మేయర్‌గా సల్ల రమ్యను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు ఆయన ప్రకటించారు.






# పురతత పీఠంపై కాంగ్రెస్ జెండా

**ఆదిలాబాద్ మున్సిపల్ పీఠంపై ఉత్కంఠకు తెర**
**మున్సిపల్ చైర్మన్‌గా బండారి అనూష**




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మెన్ గా స్వతంత్ర అభ్యర్థి బండారి అనూష ఎన్నికయ్యారు. ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాల యంలో సోమవారం జరిగిన సమావేశంలో 27 మంది కౌన్సిలర్లు మద్దతు ఇవ్వడంతో ఆమె ఎన్నికయ్యారు. మొత్తం 51 మంది సభ్యుల్లో కాంగ్రెస్ 11, ఎంఐఎం 6, బీఆర్‌ఎస్ 5, స్వతంత్రులు 5, మద్దతుతో ఆమె విజయం సాధించారు. 45వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అనూష.. తొలుత కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించారు. టికెట్ రాక భంగపాటుకు గురైన ఆమె.. స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించి, అన్ని పార్టీల మద్దతుతో చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. ఆమెకు పోటీగా బీజేపీ తరపున చైర్ పర్సన్ గా బరిలోకి దిగిన జోగు శైలజకు 23 ఓట్లు వచ్చాయి. వైస్ చైర్మన్ 44వ వార్డు ఎంఐఎం అభ్యర్థి




మహ్మద్ రోహిత్ ఎన్నికయ్యారు. అయితే 21 వార్డులు గెలిచిన బీజేపీ మున్సిపల్ పీఠం దక్కించుకోకపోవడం ఆ పార్టీకి పెద్ద దెబ్బ తగిలినట్టే అని పెద్ద చర్చ సాగుతోంది.

**కాంగ్రెస్‌లో చేరిన ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్..**
ప్రజాస్వామ్యంలో అభివృద్ధి కోసం కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకోవడం సరైన దేనని ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల పార్లమెంట్ ఇన్ చార్జి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ గా ఎన్నికైన బండారి అనూష సోమవారం నిజామాబాద్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. వారిని అభినందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్, ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, గంద్రత్ సుజాత, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, పత్తి ముజ్జు, కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.



# నటిగా బతకడం 'సన్యాసమే'

టాలీవుడ్ 'సీతమ్మ'గా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మృణాల్ ఠాకూర్ పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. తనపై వస్తున్న పెళ్లి పుకార్లకు మృణాల్ ఇచ్చిన అదిరిపోయే కౌంటర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సాధారణంగా సెలబ్రిటీలపై పుకార్లు వస్తే వారు అసహనం వ్యక్తం చేస్తారు, కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం చాలా వెరైటీగా స్పందించి అందరినీ ఆశ్చర్యపరిచింది. గత కొన్ని రోజులుగా కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌తో మృణాల్ ప్రేమలో ఉందని, త్వరలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు జోరుగా ప్రచారమవుతున్నాయి. ఈ పుకార్లపై మృణాల్ ఇప్పటికే స్పందించినప్పటికీ పుకార్లకు చెక్ పడటం లేదు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ మరోసారి తన వ్యక్తిగత జీవితంపై పుకార్లు సృష్టిస్తూ ట్రోల్ చేస్తున్న వారికి అదిరిపోయే కౌంటర్ ఇచ్చింది. తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ప్రచారాల గురించి మృణాల్ మాట్లాడుతూ.. "నా గురించి జరుగుతున్న ఈ ప్రచారం చూసి నేను అస్సలు విసుగు పడటం లేదు. నిజానికి నేను కోట్లు ఖర్చు పెట్టి ఒక పీఆర్ టీమ్‌ను పెట్టుకున్నా నాకు ఇంత పబ్లిసిటీ వచ్చేది కాదు. అందుకే నా గురించి ఇలాంటి తప్పుడు వార్తలు రాస్తున్న వారందరికీ పెద్ద థ్యాంక్స్ చెబుతున్నాను" అని సెటైరికల్‌గా సమాధానమిచ్చింది. పుకార్లు సృష్టించే వారికే రిటర్న్ గిఫ్ట్ ఇచ్చినట్లుగా ఆమె చేసిన వ్యాఖ్యలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. పెళ్లి గురించి ఇంట్లో ఒత్తిడి ఉందా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. "మా కుటుంబ సభ్యులు కూడా నన్ను నిత్యం పెళ్లి చేసుకోమని, లైఫ్‌లో సెటిల్ అవ్వమని అడుగుతుంటారు.కానీ ఒక నటిగా కెరీర్‌ను బ్యాలెన్స్ చేయడం ఎంత కష్టమో వారికి తెలుసు. ముఖ్యంగా సౌత్ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో నటించడం మామూలు విషయం కాదు. తిండి, నిద్ర వదిలేసి పని మీద శ్రద్ధ పెట్టాలి. అది ఒక రకంగా సన్యాసిలా బతకడం లాంటిదే" అని మృణాల్ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం మృణాల్ చేతిలో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. భాషతో సంబంధం లేకుండా అందరినీ మెప్పిస్తున్న ఈ అమ్మడు, ప్రస్తుతానికి తన పూర్తి సమయాన్ని సినిమాలకే కేటాయించాలని స్పష్టం చేసింది. ఒకవైపు పెళ్లి వార్తలను కొట్టిపారేస్తూనే, మరోవైపు తన ప్రొఫెషనల్ లైఫ్‌లో పడుతున్న కష్టాన్ని వివరించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.





# విజువల్స్‌తో 'నాగబంధం'

దైవత్వం.. విధి.. విధ్వంసం కలగలిసిన చిత్రంగా 'నాగబంధం' ఉండనుందని అంటోంది ఆ చిత్ర బృందం. విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. కిశోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మిస్తున్నారు. నభా నటేశ్, ఐశ్వర్య మేనన్ కథానాయికలు. రిషబ్ సాహ్నీ, జగపతిబాబు, గరుడ రామ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా కథానాయకుడు మహేశ్‌బాబు ఆదివారం ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ చాలా బాగుందని.. సినిమా చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాని మహేశ్ తెలిపారు. రెండున్నర నిమిషాల నిడివితో సాగిన ఈ ప్రచార చిత్రంలో ఒక్క డైలాగ్ వినిపించకున్నా.. చూపుతిప్పుకోనివ్వని విజువల్స్‌తో ఈ చిత్ర కథా ప్రపంచాన్ని ఆకట్టుకునేలా ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. హిమాలయాల్లో దాగి ఉన్న నాగబంధం దేవాలయం చుట్టూ తిరిగే కథ ఇది. హిమగిరుల్లో రహస్యంగా దాగి ఉన్న ఆ ఆలయం ఓ విశ్వశక్తిని కాపాడుతుందనేది నమ్మకం. అది చెడ్డవారి చేతుల్లో పడితే అణచలేని విధ్వంసం సంభవించే ప్రమాదముంటుంది. మరి అలాంటి ఆలయంపై అహ్మద్ షా అబ్దాలి అనే క్రూర అఫ్గాన్ నియంత కన్నుపడితే.. దాన్ని అడ్డుకునేందుకు విధి ఎంచుకున్న యోధుడిగా విరాట్ కర్ణ చేసిన సాహసాలు ఆసక్తిరేకెత్తించాయి. ముఖ్యంగా ఆయనిందులో త్రిశూలంతో శివుడిగా దర్శనమిచ్చిన తీరు ఆకర్షణగా నిలిచింది. మొత్తంగా ఈ చిత్ర కథా నేపథ్యం.. దాని స్కేల్.. విజువల్ ఎఫెక్ట్స్.. ఆర్ట్ వర్క్.. మ్యూజిక్ ప్రతీదీ సినిమాపై అంచనాలు పెంచేలా ఉన్నాయి. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ చిత్రం ఈ వేసవిలోనే థియేటర్లలోకి రానుంది.

# సూర్య 'ట్రిపుల్' ధమాకా..



కోలీవుడ్ స్టార్స్‌లలో సూర్యకున్న ప్రత్యేకతే వేరు. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నమైన కథలని, క్యారెక్టర్లని ఎంచుకుంటూ వెర్సటైల్ ఆర్టిస్ట్‌గా తన ప్రత్యేకతను చాటుకున్నారు. సౌత్ ఇండియాలోనే విభిన్నమైన ప్రయోగాత్మక చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అనిపించుకున్నారు. కొత్త తరహా కథలతో తమిళ, తెలుగు ప్రేక్షకుల్ని దశాబ్దాల కాలంగా అలరిస్తున్న సూర్య ఈ మధ్య కాస్త రేసులో వెనకబడ్డారు. సూరారైపోట్రు` (ఆకాశం నీ హద్దురా), .జై భీమ్ వంటి సినిమాలతో సూపర్ హిట్‌లని సొంతం చేసుకున్నా మళ్లీ ట్రాక్ తప్పారు.ఈ రెండు హిట్‌ల తరువాత వరుసగా ఫ్లాపుల్ని ఎదుర్కొన్న సూర్య ఫైనల్‌గా మళ్లీ తన ట్రాక్‌లోకి రావడానికి రెడీ అవుతున్నాడు. ఇందు కోసం పవర్‌ఫుల్ స్టోరీస్‌ని ఎంచుకుని ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేయబోతున్నాడు. ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లని పట్టాలెక్కించిన సూర్య మరో క్రేజీ డైరెక్టర్‌తో సరికొత్త సినిమాకు శ్రీకారం చుట్టాడు. తన 45వ ప్రాజెక్ట్‌గా సూర్య `కరుప్పు`ని చేస్తున్న విషయం తెలిసిందే. ఆర్.జె. బాలాజీ ఈ మూవీకి డైరెక్టర్. భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా దీన్ని తెరకెక్కిస్తున్నారు.తమిళ నేటివిటీకి తగ్గ రూటెడ్‌స్టోరీగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో సూర్య రెండు విభిన్నమైన క్యారెక్టర్లలో కనిపించి ఆకట్టుకోబోతున్నాడు. ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. సూర్య లాయర్‌గా కనిపిస్తూనే సొసైటీలో జరిగే అన్యాయాలని అరికట్టే కరుప్పుగా కనిపించనున్నాడు. డివోషనల్ టచ్‌తో సాగే ఈ మూవీ ద్వారా సోషల్ మెసేజ్‌ని కూడా అందిస్తున్నారు. త్రిష, సూర్య జోడి కోలీవుడ్‌లో హిట్ పెయిర్. అయితే కొన్నేళ్లుగా వీరు కలిసి నటించలేదు. మళ్లీ ఇన్నాళ్లకు వీరిద్దరి కలయికలో సినిమా వస్తుండటంతో దీనిపై అంచనాలు తమిళనాట తారా స్థాయికి చేరుకున్నాయి.ఈ క్రేజీ మూవీ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని తరువాత సూర్య తన 46వ ప్రాజెక్ట్‌ని తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరితో చేస్తున్న విషయం తెలిసిదే. సార్, లక్కీ భాస్కర్ వంటి సినిమాలతో ఫ్యామిలీ ఎమోషన్స్‌ని బాగా పండించగల దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వెంకీ అట్లూరి సూర్య తో చేస్తున్న సినిమాని కూడా అదే ఫార్ములాని ఉపయోగించి ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నట్టుగా తెలిసింది. ఇందులో సూర్యకు జోడీగా `ప్రేమలు` బ్యూటీ మమితా బైజు నటిస్తుండగా కీలక పాత్రలో రాధిక శరత్ కుమార్, రవీనా టాండన్ నటిస్తున్నారు. టాలీవుడ్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. షూటింగ్ దాదాపుగా పూర్తయింది. అయితే ఈ మూవీని `కరుప్పు` రిలీజ్ అయిన మూడు లేదా నాలుగు నెలల తరువాత రిలీజ్ చేయబోతున్నామని నిర్మాత ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు. అంతే ఆయన మాటల ప్రకారం ఈ మూవీ జూలై లేదా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకొస్తుందని తెలుస్తోంది. ఇక సూర్య తన 47వ మూవీని జీతు మాధవన్ తో చేస్తున్నాడు. ఇది కంప్లీట్ కామెడీ ఎంటర్ టైనర్. ఇందులో సూర్య పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నాడు. నజియా హీరోయిన్. `ప్రేమలు` నస్లిన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సుశిన్ శ్యామ్ సంగీతం అందిస్తున్నాడు. ఇలా వరుసగా క్రేజీ లైనప్‌ని సెట్ చేసుకున్న సూర్య ఈ సారి గట్టిగా ప్లాన్ చేసుకున్నట్టుగా కనిపిస్తోంది.

# పంతం నెగ్గింది.. పీఠం దక్కింది..!



**భైంసా బల్దియాపై స్వతంత్ర జెండా**
**70 ఏళ్లలో తొలిసారి అవకాశం**
**చైర్మన్‌గా తూమోల్ల దత్తాత్రి, వైస్ చైర్మన్‌గా బీబీ కుతిజా సిద్ధిఖా ప్రమాణ స్వీకారం**
**ఎంఐఎం నాయకుల్లో నిరాశ**



**ముథోల్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
భైంసా మున్సిపాలిటీలో చారిత్రక ఘట్టం చోటు చేసుకుంది. బల్దియా ఆవిర్భావం నుంచి ఐదు పర్యాయాలు కాంగ్రెస్ (1956 అటు తరువాత 2005లో (టీడీపీ) మినహా నాలుగు పర్యాయాలు ఎంఐఎం (1995- 2005) (2014 అధికార పీఠం కైవసం చేసుకుంటూ వస్తున్నాయి. ఈసారి ఐదోసారి సైతం అధికార పీఠంపై ఎంఐఎం కన్నేయగా, ఇద్రిజ్ వర్గానికి చెందిన ఇద్దరు స్వతంత్రులు వారి ఆశలకు గండి కొట్టారు. 12 స్థానాల్లో గెలవడంతో అధికారానికి దూరమైంది. ఇక, ఆరు స్థానాల్లో బీజేపీ, ఒకచోట కాంగ్రెస్ గెలుపొందగా, ఏడు చోట్ల గెలిచిన స్వతంత్రులు అధి కా ర పీఠం దక్కించుకోవడంలో కీలకంగా మారా రు. ఎన్నికల ఫలితాలు వెలువడింది మొదలు ఆసక్తికర పరిణామాల నడుమ ఎట్టకేలకు బీజేపీ, కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్రులు అధికారం కైవసం చేసుకున్నారు. 70 ఏళ్ల మున్సి పల్ చరిత్రలో తొలిసారి ఒక స్వతంత్ర అభ్యర్థి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ముథోల్‌లో బీజేపీ నుంచి పోటీచేసి గెలుపొందిన ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ ఆది నుంచి మున్సిపల్ పీఠంపై కాషాయ జెండా ఎగురవేస్తామని చెబుతూ వస్తున్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలోనూ ఎంఐఎంను తూర్పారపడుతూ విమర్శలకు ఎక్కుపెట్టారు. అంతేగాక, ఎంఐఎం వ్యతిరేకవర్గం నేత మీర్జా ఇద్రిజ్ బేగ్ సైతం ఈసారి 17 స్థానాల్లో స్వతంత్రులను నిలిపారు. ఇటు కాంగ్రెస్ నుం చి ఆ పార్టీ ఇన్చార్జి బి నారాయణ్‌రావు పటేల్ సైతం 25 వార్డుల్లో తమ అభ్యర్థులను నిలిపారు. ఫలితంగా ఎంఐఎంను 12 స్థానాలకే పరిమితం చేశారు. అయితే, ఈసారి భిన్నంగా స్వతంత్రులు(7) అధిక స్థానాల్లో గెలవడం, బీజేపీ (6), కాంగ్రెస్(1) మద్దతుతోపాటు ఎక్స్ అఫీషియోగా ఎమ్మెల్యే(1) తోడవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనమైంది. 23వవార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన తూమోల్ల దత్తాత్రి చైర్మన్‌గా, 25వ వార్డు నుంచి గెలుపొందిన మరో స్వతంత్ర అభ్యర్థి బీబీ కుతిజా సిద్ధిఖా వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారంతోపాటు చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక కార్యక్రమం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమ వారం జరిగింది. ముందుగా మీర్జా ఇద్రిజ్ బేగ్ తన ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులతో కలిసి పట్టణంలోని ఎమ్మెల్యే రామారావు పటేల్ నివాసానికి చేరుకోగా, అక్కడి నుంచి ఏడుగురు స్వతంత్రులు, 6గురు బీజేపీ, ఒక కాంగ్రెస్ అభ్యర్థితో కలిసి వాహనాల్లో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇటు ఎంఐఎం అభ్యర్థులు 11 మంది కూడా చేరుకున్నారు. ఒకరు గైర్హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుగా ఎన్నికల అధికారులు కౌన్సిలర్ అభ్యర్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. ఎంఐఎం నుంచి అబ్దుల్ ఖాదర్ (1వార్డు) చైర్మన్ అభ్యర్థిగా ఆమేర్ అహ్మద్(2వార్డు) ప్రతిపాదించగా, నాజిర్ అహ్మద్ (17వార్డు) బలపరిచారు. అలాగే వైస్ చైర్మన్గా దగ్దే నమ్రత(13వార్డు) పేరును అబ్దుల్ మాజిద్(21వార్డు) ప్రతిపాదించగా, ఫైజుల్లాఖాన్ (16వార్డు) బలపరిచారు. వీరి సంఖ్యాబలం 11 మాత్రమే ఉంది. అయితే, స్వతంత్ర అభ్యర్థి తూమోల్ల దత్తాత్రిని చైర్మన్ అభ్యర్థిగా నిమ్మల ప్రవీణ్(14వార్డు) ప్రతిపాదించగా, ధర్మవరం శ్రీనివాస్(12వార్డు) బలపరిచారు. వైస్ చైర్మన్ అభ్యర్థిగా బీబీ కుతిజా సిద్ధిఖా పేరును వడ్నం శ్రీనివాస్ (11వార్డు) ప్రతిపాదించగా, దగ్దే శ్రీకాంత్(10వార్డు) బలపరిచారు. వీరికి 14 మంది అభ్యర్థులు, ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో ఓటుతో 15 మంది మద్దతు లభించింది. దీం తో వీరి ఎన్నిక లాంఛనం కాగా, అధికారులు వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్దకు భారీగా జనం చేరుకున్నారు. ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పోలీసులు కొద్ది దూరంలోనే బారికేడ్లు ఏర్పా టు చేసి నియంత్రించారు. స్వతంత్రులు, బీజేపీ అభిమానులతోపాటు ఇద్రిజ్ అభిమానులు భారీగా తరలివచ్చారు. ఎన్నిక అనంతరం అభిమానులు టపాసులు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

**ఎస్పీ పరవేక్షణలో బందోబస్తు..**
భైంసా మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో భారీ పోలీసులు ఏర్పాటు చేశారు. ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు పోలీస్ చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లు మాత్రమే లోనికి అనుమతిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సాయి సాంకేత్ కుమార్, పోలీసులు ఉన్నారు.

# చట్టం అధికార పార్టీ చుట్టంలా వ్యవహరిస్తుంది

**క్యాతనపల్లి చైర్మన్ కోసం కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు**
**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్**



**మందమర్రి, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ పీఠాలను దక్కించుకునేందుకు అధికార పార్టీ విశ్వ పయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ అన్నారు. సోమవారం క్యాతనపల్లిలో విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లతో కలిసి మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో పది బీఆర్ఎస్, నాలుగు సీపీఐ గెలుచుకున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం జరగాల్సిన ప్రమాణ స్వీకారాన్ని పోలీసులతో కలిసి కౌన్సిల్‌కు హాజరు కాకుండా ఇబ్బందులకు గురి చేసి వాయిదా వేశారన్నారు. కొందరు కౌన్సిలర్లను కిడ్నాప్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు గుండాయిజం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. క్యాతనపల్లి బీఆర్ఎస్, సిపిఐ కౌన్సిలర్లు ఉన్న క్యాంపుపై దాడి చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, భద్రాచలంలోని నందిని హోటల్లో క్యాంపులో ఉన్న కౌన్సిలర్లను చెదరగొట్టేందుకు పోలీసులు హోటల్‌పై దాడి చేశారన్నారు. పోలీసులు సైతం అధికార పార్టీకి చుట్టాలుగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వాలు మారుతుంటాయని అది గమనించాలన్నారు. ఈ నెల 17న నిర్వహించే ప్రమాణ స్వీకారాన్ని సైతం చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికైనా మంత్రి, పోలీసుల సహకరించి పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి సహకరించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్, సీపీఐ కౌన్సిలర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, బీఆర్ఎస్ నియోజక వర్గ నాయకులు రాజారమేష్, నాయకులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

**న్యాయవాది హత్యను నిరసిస్తూ**
**ఉట్నూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**
**విధులు బహిష్కరించిన న్యాయవాదులు**

**ఉట్నూర్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న న్యాయవాదుల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టి వెంటనే అమలు చేయాలనీ ఉట్నూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. అత్తపూర్ కోర్టు బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది మహ్మద్ ఖధీర్ హత్యను నిరసిస్తూ ఉట్నూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కోర్టు విధులు బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు నల్ల బ్యాడ్జిలు ధరించి కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఖధీర్ హత్యలో పాలుపంచుకున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకొని ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బానోత్ జగన్ ప్రధాన కార్యదర్శి బి. జైవంత్ రావు న్యాయవాదులు జమీర్ ఖాన్ ధీరజ్ గుప్తా చింతల గిరి కురివేత శ్రీనివాస్ పవార్ వసంత్ రావు కుడెల్లి అశోక్ నాతరి రాజు విశాల్ జాదవ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉద్రిక్తత

**పోలీసులతో వాగ్వాదానికి దిగిన బీఆర్ఎస్ నేతలు**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మున్సిపల్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను మున్సిపల్ కార్యాలయంలోనికి అనుమతించడంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ నేతలను లోనికి ఎలా అనుమతిస్తారని పోలిసులను ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలకు ఓ రూల్..! తమకో రూల్ అని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. పోలీసుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల జులం నశించాలంటూ నినాదాలు చేశారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఆటల పోటీలు

**అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)**
ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయం నుంచి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు హైదరాబాద్‌లో జరుగనున్న ఆటల పోటీలకు హాజరయ్యేందుకు వె ళ్లేందుకు వాహనాన్ని జెండా ఊపి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతు హైదరాబాద్ జరిగే ఇండోర్, అవుట్ డోర్ ఆటల పోటీల్లో జిల్లా నుంచి ప్రత్యే క అవసరాలు గల పిల్లలు హాజరవుతున్నారని తెలిపారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పథకాలు సాధించాలని ఆయ న ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల



పిల్లల స్పోర్ట్స్ ఇన్‌చార్జి శాంతికు మారి, ఐఈఆర్‌పీలు సతీష్, సుజాత, రమణ, ప్రత్యేక విద్యావేత్త మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ఆడి.. జిల్లా పేరు నిలబెట్టాలి




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో క్రీడల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి జిల్లా కీర్తిని పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకాంక్షించారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు బయలుదేరిన విద్యార్థుల బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శారీరక, మానసిక వైకల్యాలను అధిగమించి క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని వెలికితీసి పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత ఫలితాలు సాధ్యమని తెలిపారు. క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని జిల్లాకు పతకాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు రఘు రమణ, షుజాత్ ఖాన్, ఇతర అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నువ్వు జోగురామన్న కాదు.. జోగు రఫీదుద్దీన్

### ఎన్ని కోట్లకు బీఆర్ఎస్ కౌన్సిలర్లను అమ్ముకున్నావ్ - మాజీ మంత్రి జోగు రామన్నపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** గెలిచిన ఆరుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లను ఎన్ని కోట్లకు కాంగ్రెస్‌కు అమ్ముకున్నావో ప్రజలకు చెప్పాలని మాజీ మంత్రి జోగు రామన్నను ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్, ఎంఐఎంలకు జోగురామన్న అమ్ముడు పోయి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని ఆరోపిస్తూ.. ఈ వ్యవహారంతో ఇక నుండి ఆయన జోగురామన్న కాదనీ అలియాస్ జోగు రఫీఉద్దీన్ అంటూ ఎద్దేవా చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ గోడం నగేష్, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ ఎదుగుదలను ఓర్వలేక బీఆర్ఎస్, కాంగ్రెస్ అనైతిక పొత్తులకు పాల్పడ్డారన్నారు. గతంలో అభివృద్ధి పనుల కోసం తాను, ఎంపీ గోడం నగేష్ ఇద్దరం సీఎం రేవంత్ రెడ్డిని కలిస్తే కాంగ్రెస్ బీజేపీ ఒక్కటేనని గగ్గోలు పెట్టిన జోగురామన్న ఇప్పుడు ప్రజలకు ఏమి సమాధానమిస్తాలో చెప్పాలన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు వ్యవహరించిన తీరును ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌కు ఏయిర్ పోర్టుతో పాటు రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జ్‌తో పాటు వందల కోట్ల నిధులు కేంద్రం నుంచి తీసుకురావడం చూసి కళ్ళల్లో కారం కొట్టినట్లు అయిన జోగురామన్న కడుపు మంటతో ఈ కుట్రకు తెరలేపారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు జోగు రామన్న అలియాస్ జోగు రఫీదుద్దీన్ నిజస్వరూపం ఏంటో గుర్తు ఎరగాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ నాయకులు పాల్గొన్నారు.



# వలస పక్షులపై విషప్రయోగం

### నలుగురు అరెస్ట్.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**పెంచికల్‌పేట, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** ఎల్లూరు చెరువు వద్ద వలస పక్షులపై విషప్రయోగం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 14న చెరువు ప్రాంతంలో కొంత మంది వ్యక్తులు విషప్రయోగం చేసి పక్షులను హతమార్చి తీసుకెళ్తున్నారన్న పక్కా సమాచారంతో ఫారెస్ట్ బీట్ అధికారి సతీష్, డ్రైవర్ వాజీద్ రెడ్ హ్యాండెడ్‌గా నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న సంచులను తనిఖీ చేయగా 26 చనిపోయిన పక్షులు లభ్యమయ్యాయి. వీటిలో 19 నార్తర్న్ పింటెయిల్స్ (విదేశీ వలస పక్షులు), 7 గ్రే-హెడెడ్ స్వాంఫెన్స్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన వారు ప్రకాశ్ సర్కార్, కుశాల్ మండల్, తుషార్ డే, తరఫ్దార్ సంజిత్లుగా గుర్తించారు. వీరంతా కూలీ పనులు చేసే వారు కాగా, కాగజ్‌నగర్ మండలం పరిధిలోని నజ్రుల్నగర్, రాంనగర్ ప్రాంతాలకు చెందినవారని విచారణలో తేలింది. వీరు లోడుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పనుల నిమిత్తం వచ్చి, ఈ నెల 13న పంట పొలాల్లో ఉపయోగించే క్రిమిసంహారక మందును వడ్ల గింజల్లో కలిపి చెరువులోని తామర ఆకులపై ఉంచినట్లు అంగీకరించినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం చనిపోయిన పక్షులను తీసుకెళ్లే ప్రయత్నంలో పట్టుబడ్డారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన పక్షులకు వెటర్నరీ సర్జన్ల సమక్షంలో శవ పంచనామా నిర్వహించారు. పూర్తి విచారణ అనంతరం కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం నలుగురికి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసు దర్యాప్తులో ఫారెస్ట్ బీట్ అధికారులు సంగదీప్, లచ్చన్న, మనోహర్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి జి. జగన్మోహన్ గౌడ్, అనిమల్ ట్రాకర్ రాజు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక

9440977660, 9110718194

PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# సీఎం రేవంత్‌తో పాయల్ శంకర్ చీకటి ఒప్పందం..!

### 21 స్థానాలు ఉన్న బీజేపీ ముగ్గురిని కూడబెట్టుకోలేక పోవడమే నిదర్శనం

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ మున్సిపాలిటీ సెక్యూలర్ పార్టీల ఆధీనంలోనే ఉందని, స్వతంత్ర అభ్యర్థికే తమ సంపూర్ణ మద్దతు తెలిపామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 21 స్థానాలు ఉన్న బీజేపీ ముగ్గురిని కూడబెట్టుకోలేక పోవడం దేనికి నిదర్శనమని ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రశించారు. మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేసే ఉద్దేశం లేకనే ఎమ్మెల్యే ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదన్నారు. అక్రమ సంపాదనలు కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డికి గురుదక్షిణగా మున్సిపాలిటీని ఇచ్చారని ఆరోపించారు. నాగపూర్ క్యాంప్ నుంచి స్వతంత్ర అభ్యర్థిని వదిలిపెట్టారని ఆరోపించారు. స్వతంత్ర అభ్యర్థి అయిన బండారి అనూషకు తాము మద్దతుగా నిలిచామని, కాంగ్రెస్ జెండా కప్పుకోనని స్పష్టం చేయడంతోనే మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు.



# ఎంఐఎం కౌన్సిలర్ కిడ్నాప్ కలకలం

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 16 (ప్రభాత సమాచారం)** కాగజ్ నగర్ పురపాలక సంఘంలో తీవ్ర కలకలం రేగు తోంది. అక్కడి ఎంఐఎం కౌన్సిలర్ ఆలియా బేగం కిడ్నాప్ అయ్యారంటూ ఆ పార్టీ జనరల్ సెక్రటరీ జావిద్ అహ్మద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఆయన తమ పార్టీ కౌన్సిలర్ ను బీఆర్ఎస్ నాయకులు కిడ్నాప్ చేశారని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కాగజ్‌నగర్ పురపాలక సంఘం ఎన్నికలు రసకందాయంలో పడ్డాయి. ఇక్కడ టిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా కౌన్సిలర్ స్థానాలు దక్కగా.. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దండే విట్టల్ చక్రం తిప్పి ఇండిపెండెంట్‌లు, ఎంఐఎం కౌన్సిలర్లను క్యాంపుకు తరలించారు. ఎమ్మెల్సీ ఎక్స్ అఫీషియో సభ్యత్వంపై మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఫిర్యాదు చేశారు. తాజాగా ఎంఐఎం కౌన్సి లర్ అందుబాటులో లేకపోవడంతో ఆమెను కిడ్నాప్ చేశారని దీని వెనక బీఆర్ఎస్ హస్తం ఉందని ఎంఐఎం ఆరోపించడం తీవ్రంగా రాజకీయ దుమారం రేపుతోంది.